


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

బుధవారం 4 మార్చి 2026 పేజీలు 8


# ప్రజా ప్రభుత్వంలో రైతన్న కష్టాలు

- రైతు భరోసా రాకపోయే ఉన్న యూరియా అయిపోయే
- యాప్ ద్వారా యూరియా వద్దంటున్న రైతులు



**అచ్చంపేట, సూర్యటౌన్, న్యూస్:** ప్రజా ప్రభుత్వంలో రైతులకు అన్ని కష్టాలే అని రైతన్నలు వాపోతున్నారు. ఇప్పటికే యాసంగికి పెట్టిన పెట్టుబడికి రైతు భరోసా రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని ఉన్న పంటలను కాపాడుకుందామంటే యూరియా కొరత వేధిస్తోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ పనులు వదులుకొని యూరియా కోసం ఫోన్ పాఠాలు నేర్చుకునే పరిస్థితి వచ్చిందని వాపోతున్నారు. ఉద్యాన్నే రైతు సేవ కేంద్రానికి చేరుకొని పడిగాపులు కాస్తున్నామని తీర సమయం వచ్చేసరికి యూరియా అయిపోయిందని చూపిస్తుందని తెలిపారు. ప్రభుత్వం నుంచి సరఫరా అవుతున్న యూరియా ఏమాత్రం సరిపోవడం లేదని రైతులు వాపోతున్నారు. ఏదైనా కేంద్రానికి స్టాక్ వచ్చిన కొద్దిసేపటికే అయిపోతోందని, గంటల తరబడి వేచి చూసినా ఫలితం ఉండటం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సకాలంలో ఎరువులు వేయకపోవడం వల్ల పంటల ఎదుగుదల నిలిచిపోతోందని, ఇది దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపుతుందని రైతు లు ఆవేదన చెందుతున్నారు. ఇప్ప టికైనా అధికారులు స్పందించి, తగి నంత యూరియా నిల్వలను అందు బాటులోకి తెచ్చి పాత పాత పద్ధతి ద్వారా నిజమైన రైతులకు యూరి యాసరఫరా చేయాలని కోరుతున్నారు.




ఆ... వెంచర్ వెనుక..

# ప్రముఖ జర్నలిస్టు హస్తం ...?

- గుట్టుగా రియల్టర్లను వెనుకేసుకొస్తున్న వైనం
- కోర్టు కేసు ఉంటే అనుమతులెట్లిచ్చారనేది హాట్ టాపిక్



**మహబూబ్‌నగర్, (జడ్చర్ల) సూర్యప్రతినిధి:** జడ్చర్లలో వివాదాస్పదంగా మారిన ఓ వెంచర్ వెనుక ప్రముఖ జర్నలిస్ట్ ఒకరు అన్నీ తనై నడిపిస్తున్నట్లు సమాచారం. కోర్టు కేసు భూమి కేసు ఎన్నినున్న కూడ అన్నీ తనై చూసుకుంటానని రియల్టర్లతో నమ్మించి వెంచర్‌లో అనదికారికంగ భాగస్వామ్యంకు దుర్చుకున్నట్లు సమాచారం. ఇందులో కొంత మతలబు కూడ దాగిఉన్నట్లు పట్టణంలో విస్తృత ప్రచారం నడుస్తుంది. ఇదే విషయమై ఆరు నెల్ల క్రితం పట్టణంలో జర్నలిస్టు సంఘాల మధ్య వివాదం రచ్చ చేసింది. విలేఖరుల పేరు చెప్పి సదరు జర్నలిస్టు కొంత నగదు కూడ రియల్టర్ల వద్ద వసూలు చేసుకొని తినడం పై జర్నలిస్టు సంఘం నేతలను ఆశ్చర్యపరిచింది. ఇదిలా ఉంటే జడ్చర్ల పట్టణ శివారులో గంగాపూర్ రోడ్డులో ఎన్.హెచ్ 167ను అనుకుని ఉన్నసమృద్ధి వెంచర్‌లో ప్లాట్లు కొనుగోలు చేసేందుకు కొనుగోలుదారులు సంశయం వ్యక్తపరుస్తున్నట్లు తెలిసింది. రేరా అనుమతులతో పాటు డీటీసీపీ లే ఔట్ అనుమతులు కూడ నిబంధనలకు విరుద్దంగా అధికారులు ఇవ్వటం ఏమిటని పలువురు పట్టణ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కోర్టు పరిధిలో ఉన్నభూమిపై అధికారుల నిర్ణయం ఎలా అంటూ ముక్కున వేలేసుకుంటున్నారు. ఇవేమి పట్టని వెంచర్ నిర్వాహకులు అన్నింటికీ తమేనని వినియోదారులను మభ్య పెట్టె ప్రయత్నం చేస్తున్నారు. కోర్టు కేసుక్లోస్ అయిందని చెప్పుకుంటున్నారు. భూమి పట్టాదారుల్లో కొందరు వారసులు భాగస్వామ్యం కొరకు కోర్టు మెట్లెక్కినట్లు సమాచారం. దీనిపై క్లారిటీ రావాల్సి ఉంది. ఏది ఏమైనప్పటికి నేష్నల్ హైవే 167 అనుకుని ఉన్న వివాదాస్పద వెంచర్ పై అధికారులు, ప్రజా ప్రతినిధులు ఉన్నత స్థాయి విచారణకు ఆదేశించాలని, అప్పటివరకు ప్లాట్ల క్రయ విక్రయలు జరుగుకుండ మధ్యం తర ఆదేశాలు ఇవ్వాలని పలువురు పట్టణ ప్రజలు కోరుతున్నారు.



# జడ్చర్ల ఘటనపై సీరియస్

- ఆస్పత్రి సూపరిడెంట్, ఆర్ఎం సహా మరో ఇద్దరు సస్పెండ్



**మహబూబ్‌నగర్, (జడ్చర్ల) సూర్య ప్రతినిధి:** మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల పట్టణంలో ఏరియా ఆసుపత్రిలో సోమవారం చోటు చేసుకున్న అమానవీయ ఘటనపై ప్రభుత్వం స్పందించింది. నాగసాలకు చెందిన భీమేష్ మృతదేహానికి పోస్ట్ మార్టం చేసే సందర్భంలో వీధి కుక్కలు శవాన్ని పీక్కు తినడం పట్ల ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. ఇందులో భాగంగానే మంగళవారం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్ డాక్టర్ అజయ్ జడ్చర్ల పట్టణంలోని ఏరియా ఆసుపత్రిని సందర్శించి విచారణ జరిపారు. భీమేష్ శవాన్ని కుక్కలు పీక్కు తినడంపట్ల విచారించారు. దీనికి బాధ్యులు ఎవరనే కోణంలో ఆసుపత్రి సిబ్బందిని బాధిత కుటుంబీకులను అడిగి తెలుసుకున్నారు. ఇందులో ఆస్పత్రి సూపరిడెంట్ చంద్రకళతోపాటు ఆర్ఎం హరినాథ్ నిర్లక్ష్యమే కారణ మని అన్నారు. శవాన్ని పోస్టు మార్టం కొరకు తెచ్చిన సందర్భంలో తీసుకున్న చర్యలపై ఆసుపత్రి సూపరిడెంట్‌తో లిఖి తపూర్వక సమాధానం ఇవ్వాలని ఆదేశించారు. అనంతరం ఘటనకు బాధ్యులైన సూపరిడెంట్ చంద్రకళ ఆర్ఎం హరినాథ్ డ్యూటీ డాక్టర్ మనీషా డిఎన్ఓ రవి ప్రకాష్‌ను సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేయడం స్థానికంగా సంచలనం కలిగింది. ఇదే విషయమై ఆసుపత్రికి వచ్చిన మాజీ మంత్రి లక్ష్మారెడ్డి భీమేష్ (33) మృతి దురదృష్ట కరమని అన్నారు. ఈ సంఘటనకు ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. శవానికి కూడా రక్షణ ఇవ్వలేని ప్రజా ప్రభుత్వం ప్రజా సమస్యలను ఏ విధంగా పరిష్కరిస్తుందో చెప్పాలని అన్నారు. జడ్చర్ల 100 పడకల ఆసుపత్రిలో కొత్తగా మార్చురీ గది నిర్మాణం పూర్తి చేసినప్పటికీ, సేవలు అందుబాటులో తీసుకురావడంలో స్థానిక నాయకత్వం విఫలం చెందిం దని ఆరోపించారు. కొత్తగా నిర్మించిన మార్చురీ గదిని తక్షణమే అందు బాటు లోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా బాధపెల్లిలోని పాత భవనం ఏరియా ఆసుపత్రికి

మిగతా 2లో

## సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్య, అసత్య ప్రచారాలపై కఠిన చర్యలు : ఎస్పీ.డీ. జానకి

**పాలమూరు సూర్య న్యూస్:** జిల్లాలో వర్గాల మధ్య అపోహలు లేదా ఉద్రిక్తతలు కలిగించేలా సోషల్ మీడియా వేదికల ద్వారా అనుచిత వ్యాఖ్యలు చేయడం, అసత్య ప్రచారాలు,ఫేక్ న్యూస్ షేర్ చేయడం మానుకోవాలని ఎవరైనా అసత్య ప్రచారాలు చేస్తేచట్టపరంగా కఠినచర్యలు తీసుకోవాల్సి వస్తుందని ఎస్పీడీజానకి మంగళవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫార్మ్‌లను బాధ్యతాయుతంగా వినియోగించుకోవాలని, నిర్ధారించని సమాచారాన్ని ఫార్వర్డ్ చేయకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. అపోహలు ఉద్రిక్తతలకు దారితీసే పోస్టులు, వీడియోలు, కామెంట్లు చేయడం మంచిది కాదని పేర్కొన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో నిరంతరం సోషల్ మీడియా పర్యవేక్షణ కొనసాగుతోందని, చట్టాన్ని ఉల్లంఘించే విధంగా వ్యవహరించిన వారిపై అవసరమైన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు.అనుచిత పోస్టులు గమనించినట్లయితే జిల్లా పోలీసు కంట్రోల్ రూమ్ నంబర్ 8712659360 కు సమాచారం ఇవ్వాలని ప్రకటనలో పేర్కొన్నారు.

**పోక్సో కేసులో నిందితుడికి ఏడాది కఠిన కారాగార శిక్ష : ఎస్పీడీ జానకి**

మహబూబ్నగర్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో 2022 సంవత్సరంలో నమోదైన ఒక కేసుకు మైనర్ బాలికపై అసభ్య ప్రవర్తనకు పాల్పడిన నిందితుడు యెర్ర సురేష్ పై మంగళవారం ప్రత్యేక సెషన్స్ కోర్టు కేసు నమోదు అనంతరం పోలీసులు తక్షణ చర్యలు తీసుకుని సమగ్ర దర్యాప్తు నిర్వహించి,విచారణ అనంతరం ప్రత్యేక సెషన్స్ నిందితుడిని దోషిగా తేల్చి ఒక ఏడాది కఠిన కారాగార శిక్షతో పాటు పదివేల జరిమానా విధించారని ఎస్పీ డి జానకి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కేసు దర్యాప్తులో పాత్ర పోషించిన పోలీసు అధికారులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ జాన్ ను పోలీసు సిబ్బందిని ప్రకటనలో అభినందించారు. మైనర్ బాలికలపై జరిగే నేరాలకు పాల్పడిన వారిపై చట్టపరంగా కఠినచర్యలు తీసుకుంటామని ప్రకటనలో హెచ్చరించారు.

## రామ్ రెడ్డిపల్లిలో ప్రమాదకరంగా మారిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్



**తెలకపల్లిసూర్యన్యూస్:** తెలకపల్లిమండల పరిధిలోని రాంరెడ్డిపల్లి బస్టాండ్ దగ్గర నెలకొన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ప్రమాదకరంగా మారింది ట్రాన్స్ఫార్మర్ చుట్టూ కంచలేకుండా పోవడంతో పశుగణాలకు, ప్రజలకు సమస్యగా మారింది సమస్యను ఎవరూ పట్టించుకోకపోవడంతో నిరసన వ్యక్తం అవుతుంది ఇప్పటికైనా అధికారులు స్పందించి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కు కంచె ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు

## ఎండిన వృక్షాలతో వాహనదారులు జరభద్రం



**తెలకపల్లి సూర్య న్యూస్ :** అచ్చంపేట నాగర్‌కర్నూల్ ప్రధాన రోడ్డు వెంట పలుచోట్ల ఎండిపోయిన వృక్షాలు ప్రమాదకరంగా మారాయి, సమస్యను ఆర్అండ్‌బి శాఖ అధికారులకు ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా నిమ్మకు నీరెత్తినట్టు వివరిస్తున్నారు, పలుచోట్ల ఎండిపోయిన వృక్షాలు వాహనదారులకు ప్రమాదకరంగా మారాయి, ఇప్పటికైనా వాహనదారులు, తదితరులు రోడ్డు వెంట ప్రయాణం చేస్తున్నప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది, అదేవిధంగా సంబంధిత అధికారులు స్పందించి ప్రధాన రహదారి వెంట గల ఎండిపోయిన వృక్షాలను తొలగించి ప్రమాదకర పరిస్థితిని నివారించాలని వాహనదారులు, ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. రహదారి వెంట తెలకపల్లి, చిన్న ముద్దునూరు, రా కొండ, జమిస్తాపూర్, దాసుపల్లి గేటు, రామ్ రెడ్డి పల్లి, అనంతసాగర్ గేటు, మంతటి కూడలి, తదితరచోట్ల ప్రధాన రోడ్డుకు ఇరువైపులా ఎండిపోయిన వృక్షాలు ప్రమాదకరంగా మారాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్ చేస్తున్నారు.

## ఖిల్లాలో హోలీ సంబురాలు



**ఖిల్లా గణపురం సూర్య న్యూస్:** ఖిల్లా గణపురం మండల కేంద్రంతోపాటు మండలంలోని పర్వతాపురం, మామిడి మాడ సోలిపూర్, ఉప్పరపల్లి , మానాజీ పేట తదితర గ్రామాలలో హోలీ సంబరాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా చిన్నారులు, యువతీ, యువకులు రంగులు చల్లుకుంటూ హోలీ పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ హోలీ పండుగలో చిన్నారులు యువతీ యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## చైతన్య సెంట్రల్ స్కూల్ గుర్తింపు రద్దు చేయాలి
### - విద్యార్థి యువజన సంఘాలు



**పాలమూరు సూర్య న్యూస్:** విద్యార్థుల భద్రత పట్టించుకోని చైతన్య సెంట్రల్ స్కూల్ గుర్తింపును రద్దు చేయాలని విద్యార్థి జీవన సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం సిఐటియు జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ , ఏఐవైఎఫ్, జివిఎస్, బీసీ సంఘం, గ్రాడ్యుయేషన్ అసోసియేషన్ సంఘాల నాయకులు మాట్లాడారు. లక్షల రూపాయలు ఫీజులుగా వసూలు చేస్తు విద్యార్థుల భద్రత, పర్యవేక్షణ, మానసిక ఆరోగ్యంపై సరైన శ్రద్ధ చూపని చైతన్య సెంట్రల్ స్కూల్ పాఠశాల యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని గుర్తింపును రద్దు చేయాలని, కలెక్టర్ జోక్యం చేసుకుని భద్రతా ప్రమాణాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి నివేదిక సమర్పించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఆయా సంఘాల నాయకులు నందు,లక్ష్మణ్, రాజ శేఖర్,ప్రశాంత్,సురేష్, రాము, మహేష్, భరత్, దోమ వెంకట్, గోపాల్ నాయక్ పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణాపై స్పెషల్ టాస్క్ ఫోర్స్ దాడులు





**కృష్ణ సూర్యన్యూస్ :** మండలంలోని అక్రమంగా ఇసుక రవాణాపై స్పెషల్ టాస్క్ ఫోర్స్, స్థానిక పోలీస్ సిబ్బంది మంగళవారం సంయుక్తంగా ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఎస్సై నవీద్ తెలిపిన వివరాల ప్రకారం విశ్వసనీయ సమాచారం మేరకు గుడేబల్లూర్ శివారులో అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఒక టిప్పర్ ,5 ట్రాక్టర్లను పట్టుకొని పోలిస్‌స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. ఆనంతరం పూజారి శివ గుల్బర్గా,గడ్డ మీది రమేష్, గొల్ల నర్సింహులు, పళ్ళ అంజప్ప, కొలిమి రాజు, ఎం.రమేష్, 6 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకుని పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నవీద్ పేర్కొన్నారు. మండలంలో ప్రభుత్వానికి విరుద్ధంగా ఎవరైనా ఇసుక అక్రమంగా నిల్వలు, రవాణా చేసిన చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు.

## ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తయిన బిల్లులు అన్నింటిని పూర్తి చేయాలి
### - బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి బిట్లీ రాజశేఖర్ యాదవ్



**మదనాపురం సూర్య న్యూస్:** మదనాపురం మండల కేంద్రంలో ఎంపిడిఓ ఎంపీడీవో ఆఫీసులో ప్రసన్నకుమారికి భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో మొదటి విడతలో వచ్చినటువంటి ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పూర్తి అయిన బిల్లులను అన్నింటిని కూడా పూర్తి చేయాలని వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా ఇప్పుడు రాబోయే రెండో విడత ఇందిరమ్మ ఇళ్లను ఎలాంటి అవకతవకలు లేకుండా అసలైన లబ్ధిదారులకు ఇచ్చే విధంగా ఎంపిక విషయంలో పారదర్శకత లేకుండా చేయాలని ఇప్పుడు నిర్మాణంలో ఉన్నటువంటి ఇంటి బిల్లులను ఎప్పటికప్పుడు ఇవ్వాలని చెప్పి కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి బిట్లీ రాజశేఖర్, బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ బాబు గౌడు, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు దుప్పల్లి కృష్ణ, వార్డు మెంబర్లు భాస్కర్, శివ, బండలయ్య, రాము, శ్రీనివాసులు, విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా హోలీ వేడుకలు



**పాలమూరు సూర్య న్యూస్ :** గిరిజన ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కేంద్రంలోని మెట్టుగడ్డలో ఉద్యోగులు మిత్రులతో కలిసి హోలీ వేడుకలు జరుపుకున్నారు. జిల్లా గిరిజన ఉద్యోగుల సంఘం, జిల్లా సేవా సంఘ జిల్లా నాయకులు ఆర్.పంతు నాయక్,జిల్లా గిరిజన ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షుడు కే.శంకర్ మాట్లాడుతూ ఇందులో కుల ,మత ,భేదా భావాలు, చిన్న, పెద్ద తేడా లేకుండా రంగుల పండుగ సంబరాలు సంతోషంగా, ఆనందంగా జరుపుకుంటారని తెలియజేశారు. కార్యక్రమం లో జిల్లా గిరిజన ఉద్యోగుల సంఘం అధ్యక్షులు గంగారాం , జిల్లా ప్రధాన కార్యదర్శి సుభాష్ రాథోడ్ , జిల్లా అసోసియేట్ అధ్యక్షులు గంగ్యా నాయక్ , అధ్యక్షులు దేవిజ నాయక్ , జిల్లా టీఎన్జీవో ప్రధాన కార్యదర్శి చంద్ర నాయక్, వర్కింగ్ అధ్యక్షులు హన్మంతు , రాష్ట్ర కార్యదర్శులు శంకర్ చౌహన్, బాలుమహేంద్ర , జిల్లా వైస్ ప్రెసిడెంట్ శంకర్, నాయకులు రాజు నాయక్, నారాయణ , రాములు,రాజు నాయక్ పాల్గొన్నారు.

## అక్రమంగా డంపు చేసిన ఇసుకను పట్టుకున్న గ్రామస్తులు



**మిడ్జిల్ సూర్య న్యూస్ :** మండలంలోని చిల్వేర్ గ్రామ సరిహద్దులో ఉన్న దుందుభి నది వాగు నుండి ఎలాంటి అనుమతులు లేకుండా పగలు రాత్రి అని తేడా లేకుండా ట్రాక్టర్లతో అక్రమంగా ఇసుకను తీసుకెళ్లి తిమ్మాజీపేట మండలం రెవెన్యూ పరిధిలోగల ఆర్సీ తాండ సమీప ప్రాంతాలలో డంపు చేసి అక్కడి నుండి రాత్రి వేళలో వేరే ప్రాంతాలకు తరలిస్తున్నారు. మంగళవారం అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఆర్సి తండాకు చెందిన ట్రాక్టర్లను చిల్వేరు గ్రామస్తులు వెంబడించగా తప్పించుకొని పారిపోయారు. గ్రామస్తులు నాలుగు చోట్ల నిలువ చేసిన ఇసుక డంపులను గుర్తించి రెవెన్యూ, పోలీస్ శాఖలకు సమాచారాన్ని అందించడంతో సీజ్ చేశారు.

## మూడవ వార్డులో చురుకుగా విద్యుత్ పనులు



**తెలకపల్లి సూర్య న్యూస్ :** తెలకపల్లిమండల కేంద్రం మూడవ వార్డులో విద్యుత్ పనులు చురుకుగా సాగుతున్నాయి వార్డు మెంబర్ కొమ్ము శ్రీను ఆధ్వర్యంలో ప్రతి గల్లీలో విద్యుత్ స్తంభాల ఏర్పాటు, తీగలు గుంజడం తదితర పనులను చేపడుతున్నారు త్వరలోనే పనులను ముగించి అన్ని స్తంభాలకు లైట్లను ఏర్పాటు చేసి విద్యుత్ వెలుగులు విరజిమ్మే విధంగా చేయనున్నట్లు వార్డు సభ్యుడు పేర్కొన్నారు సర్పంచి కొమ్ము చంద్రశేఖర్ ఉప సర్పంచ్ వారణాసి శ్రీను ప్రత్యేక చొరవతో లైన్మెన్ లింగం సుదర్శన్ సిబ్బంది విద్యుత్ స్తంభాలను ఎత్తడం తీగలు గుంజడం ఇలాంటి పనులు కొనసాగిస్తున్నారు, గతంలో వార్డు వివిధ సమస్యలతో సతమతమయిందని ఎవరు పట్టించుకోలేదని చెప్పారు వార్డు ఆదరణకు నోచుకోలేదని చెప్పారు ప్రస్తుతం విద్యుత్ సమస్యల పరిష్కారంతో పాటు డ్రైనేజీలు సిసి రోడ్ల ఏర్పాటుకు ప్రణాళికలు చేస్తున్నట్లు వార్డు మెంబర్ కొమ్ము శ్రీను తెలిపారు వార్డు సభ్యుడు కొమ్ము శ్రీను ప్రజల సమస్యల పరిష్కారంలో చూపిస్తున్న కృషికి వార్డు ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ ఆయనకు అభినందనలు చెప్తున్నారు మూడవ వార్డుని ఆదర్శ వార్డు గా తీర్చిదిద్దాలని స్థానికులు కోరుతున్నారు.

## జడ్చర్ల ఘటనపై సీరియస్

(మొదటిపేజీ తరువాయి)

బస్తి దవాఖానగా మార్చి స్థానికంగా ఉన్న పేదలకు వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురా వాలని డిమాండ్ చేశారు. దీనిపై పాలకులు సముచిత మైన నిర్ణయం తీసుకొని త్వరలోనే మార్చురీ గదిని అందుబాటులోకి తీసుకురావడంతో పాటు 100 పడకల ఆసుపత్రికి నిర్వహణకు సంబంధించి అవసర మైన వైద్య సిబ్బందిని తక్షణమే నియమించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లక్ష్మారెడ్డి వెంట జడ్పీ మాజీ వైస్ చైర్మన్ యాదయ్య, మండల టిఆర్ఎస్ అధ్యక్షులు రఘుపతి రెడ్డి, ప్రణీల్ చందర్ శ్రీకాంత్ శంకర్ నాయక్ కొండల్ పిట్టల మురళి తదితరులు ఉన్నారు

## నేటి నుండి రేణుక ఎల్లమ్మ తల్లి ఉత్సవాలు



**తెలకపల్లి సూర్య న్యూస్ :** తెలకపల్లిమండల కేంద్రంలో శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఉత్సవాలు బుధవారం నుండి ప్రారంభమవుతున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు ఎం బాల గౌడ్ ఉపాధ్యక్షులు రమేష్ గౌడ్ తెలిపారు. ఈ పండుగలు ఏడు రోజులపాటు కొనసాగనున్నట్లు ఉత్సవాలలో పెద్దమ్మతో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

## కంకర క్రషర్ కంపెనీ మూసివేయాలని గ్రామస్తులు ధర్నా



**మిడ్జిల్ సూర్య న్యూస్ :** మండల పరిధిలోని బైరంపల్లి గ్రామం చేదుఘట్ తాండ శివారులో ఉన్నకంకర క్రషర్ కంపెనీ మూసివేయాలని మంగళవారం గ్రామస్తులు, రై రైతులు ధర్నా చేశారు. తరచూ దుమ్ము, దూళి, పెద్ద పెద్ద శబ్దాలతో ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని, ఎన్నోసార్లు అధికారులకు మొరపెట్టుకున్న ఎలాంటి చర్యలు తీసుకోలేదని. కంకర క్రషర్ నుండి వచ్చే దుమ్ము, ధూళి పరిసర ప్రాంతాల పంట పొలాల పై పడి పంటలు పండక రైతులు నష్టపోతున్నామని, రాత్రి వేళలో గుట్టపై పేలుడు పదార్థాలు పెట్టి బ్లాస్టింగ్లు చేసి రాళ్లను పేల్చడం వలన అధిక శబ్దాలతో ఇంట్లో ఉన్న వస్తువులు పడిపోయి సరిగ్గా నిద్ర పట్టడం లేదని, అలాగే టిప్పర్లలో పరిమితికి మించి కంకర లోడు వేసుకుని నిత్యం రాకపోకలు సాగిస్తుండడంతో గ్రామంలోని రోడ్లు దెబ్బతింటున్నాయని చేదుఘట్ తాండ, బైరంపల్లి గ్రామస్తులు, రైతులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ శివనాగేశ్వర నాయుడు తెలిపారు.

## మద్యం మత్తులో వాహనాలు నడిపిన ఐదు మందికి జైలు శిక్ష

### - ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేందర్ రెడ్డి





**పాలమూరు సూర్య న్యూస్:** మద్యం మత్తులో వాహనాలను నడిపిన ఐదు మంది ఆటో డ్రైవర్లకు వెయ్యి రూపాయల జరిమానా తో పాటు రెండు రోజుల జైలు శిక్ష, ద్విచక్ర వాహనం నడిపిన వ్యక్తికి వెయ్యి రూపాయల జరిమానా సెకండ్ క్లాస్ కోర్టు న్యాయమూర్తి ఆర్ శశిధర్ విధించినట్టు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేందర్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మద్యం మత్తులో వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని, వాహనాల తనిఖీలు కొనసాగుతాయని ప్రకటనలో హెచ్చరించారు. ప్రజల భద్రతే మా ప్రధాన లక్ష్యం" అని తెలిపారు. జిల్లా ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని,మద్యం సేవించి వాహనాలు నడపకూడదని తెలిపారు.

## ప్రమాద బాధితుడికి జిఎంఆర్ సేవాసమితి ఆర్థిక సహాయం



**చిన్న చింతకుంట, సూర్య న్యూస్,** మండల పరిధి లోని బండర్ పల్లి గ్రామానికి చెందిన జాఫర్ కొన్ని రోజుల క్రితం యాక్సిడెంట్ జరిగిన విషయం జిఎంఆర్ సేవాసమితి దృష్టికి తీసుక వెళ్లడంతో వెంటనే స్పందించి కాంగ్రెస్ నాయకుల ద్వారా ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరక్టర్ మొగిలన్న ,డాక్టర్,జానకిరాం మైనార్టీ నాయకులు మెయిన్,గ్రామ పార్టీ అధ్యక్షులు తిరుపతయ్య,గ్రామ మైనార్టీ అధ్యక్షులు కరీం భాయ్ఉపాధ్యక్షులు మహమ్మద్ సమీ తదితరులు పాల్గొన్నారు

## ప్రాక్టీస్ క్రికెట్ మ్యాచ్‌ను ప్రారంభించిన వార్డ్ కౌన్సిలర్ అల్కూరి పావని



**మక్తల్ సూర్య న్యూస్** మినీ స్టేడియంలో మంగళవారం రోజు అండర్ 14 విభాగంలో మరికల్, కంట్రీ క్లబ్ జట్ల మధ్య ప్రాక్టీస్ మ్యాచ్ స్థానిక వార్డు కౌన్సిలర్ అల్కురి పావని టాస్ వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇరు జట్ల ఆటగాళ్లను పరిచయం చేసుకొని, వారికి ఆల్ ది బెస్ట్ తెలిపారు. వార్డు కౌన్సిలర్ అల్కూరి పావని మాట్లాడుతూ క్రీడలు కేవలం శారీరక మానసిక ఆరోగ్యాన్ని అందివ్వడమే కాకుండా... మనుషుల మధ్య సత్సంబంధాలను పెంపొందిస్తాయని అన్నారు. చిన్నారులను క్రమం తప్పకుండా క్రీడల్లో రాణించేలా ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని తల్లిదండ్రులకు సూచించారు. క్రీడా శాఖ మంత్రి అయిన వాకిటి శ్రీహరి, సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో నూతన క్రీడా పాలసీ తీసుకొచ్చారని, ఇందులో భాగంగా క్రీడలకు పెద్దపీట వేశారని అన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతం నుంచి ఒలింపిక్స్ లాంటి అంతర్జాతీయ స్థాయి ఈవెంట్లకు చేరుకునేలా క్రీడాకారులను తయారు చేయడమే నూతన క్రీడా పాలసీ ఉద్దేశమని తెలిపారు. స్పోర్ట్స్ రిజర్వేషన్లను సైతం రాష్ట్ర ప్రభుత్వం పెంచే ఆలోచనలో ఉందని తెలిపారు. దాదాపు 25 కోట్ల రూపాయలతో మక్తల్ మినీ స్టేడియాన్ని మంత్రి వాకిటి శ్రీహరి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దబోతున్నారని, అతి త్వరలో మక్తల్ మిని స్టేడియం రూపురేఖలు మారబోతున్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ నిర్వాహకులు లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ టౌన్ అధ్యక్షులు అల్కూరి రవికుమార్, కోచ్ వల్లి ఉద్దీన్, నర్సింగ్, యాదవ రాజ్, భాస్కర్ గౌడ్, అన్నం పల్లి రమేష్, కడే చూర్ రాజేష్ కుమార్ స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## 16వ వార్డులో మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజ్ మరమ్మత్తు పనులు





మక్తల్ సూర్య న్యూస్ మున్సిపాలిటీ 16వ వార్డులో ఆజాద్ నగర్ చౌరస్తా సమీపంలో మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీతో ఇబ్బందులు పడుతుండటాన్ని గుర్తించి, మంగళవారం మున్సిపాలిటీ సిబ్బందితో మిషన్ భగీరథ పైప్లైన్ లీకేజీ మరమ్మత్తు పనులు చేపట్టి సమస్యను పరిష్కరించాలని స్థానిక వార్డు కౌన్సిలర్ అల్కురి పావని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మంత్రి వాకిటి శ్రీహరి నేతృత్వంలో ఇప్పటికే స్థానిక వార్డు పరిధిలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, సిసి రోడ్లు డ్రైనేజీలు, మిషన్ భగీరథ పైప్లైన్ పనులు చేస్తున్నామని అన్నారు.రాబోయే రోజుల్లో మంత్రి వాకిటి శ్రీహరి సహకారంతో మరిన్ని నిధులు తీసుకువచ్చి 16వ వార్డును మరింత అభివృద్ధి చేసేందుకు శాయ శక్తులా కృషి చేస్తానని అల్కూరి పావని తెలిపారు.కాంగ్రెస్ టౌన్ అధ్యక్షులు అల్కూరి రవికుమార్, మున్సిపల్ సిబ్బంది, స్థానిక నాయకులు కొలిమి హనుమంతు, రంజాన్ రాజా, ఆనంపల్లి రమేష్, కడే చూర్ రాజేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ డి.ఏ.లు విడుదల చేసి రెండవ పి.ఆర్.సి. ని ప్రకటించాలి : టీఎస్ యుటిఎఫ్




**పాలమూరు సూర్య న్యూస్:** పెండింగ్ డీఏ బిల్లులు విడుదల చేసి,రెండవ పిఆర్సి ప్రకటించాలని, పర్యవేక్షణ పోస్టులు భర్తీ చేయాలని, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని, ఉపాధ్యాయుల ప్రతిష్టను దిగదర్చే విద్య కమిషన్ సిఫార్సులను ఖండిస్తున్నామని టీఎస్ యుటిఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు సీనియర్ నాయకులు కే.రవికుమార్, ఎన్.వెంకటేష్,కిష్టయ్య అన్నారు. మంగళవారం ఆ సంఘం జిల్లా కార్యాలయంలో జరిగిన జిల్లా కమిటి సమావేశంలో వారు మాట్లాడారు.ఉపాధ్యాయులపై బోధన కంటే బోధనేతర పనులు అధికమయ్యాయని, ఆన్లైన్ పనులే అధికమయ్యాయని ఫలితంగా విద్యార్థులకు సరైన విద్య అందకుండా పోతుందని, అధికారుల ఒత్తిడి అధికం అవుతుందని, ఉద్యోగుల పట్ల ప్రజాస్వామిక,రాజ్యాంగ విలువలు చూపడం లేదని, ఆర్థిక నష్టాలు అధికమయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలను పరిష్కరించేలా చొరవ చూపాలని డిమాండ్ చేశారు.సమావేశంలో సంఘం ఉపాధ్యక్షులు నర్సింలు, కార్యదర్శులు ఎం మన్యం,డి అజయ్, జయంతి, ఖాదరయ్య, జిల్లా కమిటీ సభ్యులు, అన్ని మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.


जाहीर नोटीस

वकील बारोट

जावक क्र. २ ७८
कामगार न्यायालय, ठाणे.
ऑफिस कॉम्प्लेक्स इमारत,
मुलुंड चेकनाका, एम.आय.डी.सी. ठाणे.
दिनांक : २७/०२/२०२६

श्रमिक भरपाई आयुक्त ठाणे आणि तिसरे कामगार न्यायालय, ठाणे.
अर्ज (श्र.नु.भ.वाटप अर्ज) क्र ५२/आय—२१/२०२६

१) श्रीमती कविताबाई मल्लेश नाईक
२) कु. शिवानी मल्लेश नाईक
३) अश्विनी मल्लेश नाईक
४) श्रीमती सोनाबाई बुचनायक चव्हाण
५) बुचनायक सेवूला चव्हाण

पत्ता : एच नं. १—१४, कोथापल्ली, तांडा सिंगाराम नारायणपेठ काथापल्ले सिंगवार, महबुबनगर, आंध्रप्रदेश ५०९ २१०. ... अर्जदार

विरूध्द

मे. शिवा इंटरप्रायझेस आणि लिबर्टी इन्सुरन्स कं. लि. ... प्रतिवादी

सुचना

इस सुचना के द्वारा अवगत किया जाता है कि, उपर दिये गये आवेदकने मृत्यु कै. मल्लेश बुचनायक चव्हाण का काम करते समय दि. २१/०९/२०२२ को दुर्घटना से निधन हो गया और उनके निधन के पश्चात यह सब आवेदक इनके कानुनन वारिस है और इस न्यायालय मे अर्जी दाखिल किये है। इस कंपनीने रक्कम नादेश के द्वारा श्रमिक भरपाई आयुक्त, ठाणे में जमा किया गया है। नुकसान भरपाई की रक्कम रू. १५,५९,८५०/— (रू. पंधरह लाख उनसठ हजार आठसौ पच्चास रूपये केवल) इतनी रक्कम उपरोक्त आवेदक ने श्रमिक भरपाई आयुक्त कार्यालय, ठाणे में जमा कि गयी उनको वितरण करने के लिये अर्जी दाखिल कि है।

अत:इस सुचना तहत अवगत किया जाता है, कि इस न्यायालय मे जमा कि गयी नुकसान भरपाई रकम आवेदको को प्रदान करने पर अगर किसी भी व्यक्ती अथवा व्यक्तीयो को आपत्ति है या उसे विरोध है तो उस प्रकार कि सुचना प्रकाशीत होने के ३० दिन के भितर न्यायालय मे दाखल करे। ३० दिन की अवधी समाप्त होने के पश्चात प्राप्त विरोध या सुचना पर विचार नहीं किया जाऐगा। इससे संबधित लोग ध्यान रखे।

आदेशानुसार,
27/2/2026

सुनवाई की तारीख : २७/०३/२०२६

प्रभारी सचिव,
कामगार न्यायालय, ठाणे.

Contact : 9381171474,9014982020

## హోలీ సంబరాలు శాంతియుతంగా జరుపుకోవాలి : ఉండవల్లి ఎస్ఐ శేఖర్



**సూర్య ఉండవల్లి న్యూస్ :** హోలీ సంబరాలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ఉండవల్లి ఎస్ఐ శేఖర్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ. హిందువులు ముస్లింలు హోలీ రంజాన్ సందర్భంగా ఏ టువంటి ఇబ్బందులు ఎదుర్కొనకుండా కలిసిమెలిసి సోదర భావంతో ఉత్సవాలను జరుపుకోవాలని వారు సూచించారు. మసీదులలో ప్రత్యేక ప్రార్థనలు. ముఖ్య సెంటర్ల యందు నాచురల్ రంగుల హోలీ ఉత్సవాలను జరుపుకోవాలని వారు సూచించారు ఈ సందర్భంగా పోలీస్ శాఖ అన్ని చర్యలు తీసుకుపోయినట్లు వారు తెలిపారు. ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొనకుండా ప్రశాంత వాతావరణంలో పలు ఉత్సవాలు జరుపుకునేందుకు పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేసి చర్యలు తీసుకోవడం జరిగిందని వారు తెలిపారు. ఇష్టం లేకుండా రంగులు చల్లకూడదని ఎదుటివారిని గౌరవించే విధంగా పనితీరు ఉండాలని వారు పేర్కొన్నారు. డ్రింక్ అండ్ డ్రైవ్ వంటివి చేపడుతున్నట్లు ప్రమాదాలు జరగకుండా మద్యం తాగి అక్రమాలు చేయకుండా ఉండేందుకు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చర్యలు జాగ్రత్తలు తీసుకోవడం జరిగిందని వారు తెలిపారు. సెంటర్లలో పోలీస్ శాఖ నిఘ పర్యవేక్షణ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## అదుపుతప్పి టిప్పర్ బోల్తా



**ఖిల్లా గణపురం సూర్య న్యూస్:** అదుపుతప్పి ఓ ఒండ్రుమట్టి టిప్పర్ బోల్తా పడిన ఘటన ఖిల్లా ఘనపురం మండలంలోని పర్వతాపురం గ్రామ శివారులో మంగళవారం చోటుచేసుకుంది. వివరాల మేరకు మండలంలోని తిరుమల యపల్లి గ్రామ శివారులో నిల్వ చేసిన ఒండ్రు మట్టిని మామిడిమడ గ్రామం లోని నేరేడు చెరువు రిజర్వాయర్ నిర్మాణానికి గత కొన్ని రోజులుగా సంబం ధిత గుత్తేదారు టిప్పర్లలో ఒండ్రు మట్టిని తరలిస్తున్నాడు. కాగా మంగళవారం సాయంత్రం ఒండ్రు మట్టితో వెళ్తున్న టిప్పర్ కు రాంపురం గడ్డ సమీపంలో రోడ్డుపై నీటిట్యాంకర్ ఉండటంతో కొద్దిగా పక్కకు తీసుకొనడంతో అదుపుతప్పి వరి నారుమడిలో టిప్పర్ బోల్తా పడింది. కరివెన గ్రామానికి చెందిన డ్రైవర్ చింటూ చిన్నపాటి గాయాలతో బయటపడ్డాడు. ఇట్టి విషయంపై ఎస్సై వెంకటేష్‌ను వివరణ కోరగా ఎలాంటి ఫిర్యాదు అందలేదని తెలిపారు.

## అంబరాన్నటిన హోలీ సంబరాలు



**రాజోలి సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల్ జిల్లా రాజోలి మండల కేంద్రంలో హోలీ పండుగ సందర్భంగా యువకులు హోలీ పండుగ సంబరాలు జరుపుకున్నారు ఈ సందర్భంగా ఫొటో గ్రాఫర్స్ అసోసియేషన్ రాజోలి మండల సభ్యులు హోలీ పండుగ సందర్భంగా రంగులు వేసుకుని సంబరాలు జరుపుకున్నారు మరియు గ్రామంలో యువకులు మహిళలు చిన్న పిల్లలు సైతం రంగులు వేసుకుని సంబరాలు జరుపుకున్నారు రాజోలి మండల కేంద్రంలో ప్రజలందరికీ హోలీ శుభాకాంక్షలు తెలుపుతూ అందరూ కూడా తమ జీవితాలలో రంగుల మయం కావాలంటూ ఫొటో & వీడియో గ్రాఫర్స్ సభ్యులు కోరుకున్నారు

# వన్యప్రాణుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**- డిఆర్ఓ నరేంద్ర కుమార్**

**- బాలుర గురుకుల పాఠశాల,కళాశాలలో ప్రపంచ వన్యప్రాణి దినోత్సవం**






**లింగాల, సూర్య న్యూస్ :** అడవులను పరిరక్షించడంతోపాటు వన్యప్రాణులను సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని డిఆర్ఓ నరేంద్ర కుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన లింగాలని సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల, కళాశాలలో ప్రపంచ వన్యప్రాణి దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మార్చి 3వ తేదీన ప్రపంచవ్యాప్తంగా ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తారని వెల్లడించారు. 1973 మార్చి 3న వన్యప్రాణులు మరియు అరుదైన జీవజాతుల అక్రమ వేట, అక్రమ రవాణాను నియంత్రించేందుకు అంతర్జాతీయ ఒప్పందం (సిఐటిఈఎస్) కుదిరిన సందర్భంగా ఐక్యరాజ్య సమితి మార్చి 3ను ప్రపంచ వన్యప్రాణి దినోత్సవంగా ప్రకటించిందని గుర్తుచేశారు. వన్యప్రాణుల పరిరక్షణ ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేయడంతో పాటు జీవ వైవిధ్యాన్ని కాపాడుకోవడం ఈ కార్యక్రమం ఉద్దేశ్యమని అన్నారు. అందులో భాగంగానే విద్యార్థుల్లో వన్యప్రాణుల సంరక్షణపై అవగాహన పెంపొందించేందుకు ప్రసంగ (ఉపన్యాస) పోటీ,చిత్రలేఖన పోటీలు నిర్వహించామని విద్యార్థులు ఎంతో ఉత్సాహంతో పాల్గొని ప్రకృతి, అడవులు, వన్యప్రాణుల ప్రాధాన్యతపై తమ ఆలోచనలను వ్యక్తం చేశారని తెలిపారు.ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం ఆవిర్భావం, దాని ముఖ్య ఉద్దేశ్యం, మరియు వన్యప్రాణుల పరిరక్షణ అవసరంపై విద్యార్థులకు క్లుప్తంగా వివరించారు.అడవులు మనకు ఆక్సిజన్, వర్షాలు, ఔషధ వనరులు మరియు పర్యావరణ సమతుల్యతను అందిస్తాయని అన్నారు. వన్యప్రాణులు ప్రకృతి సమతుల్యతకు కీలకమని తెలిపారు.లింగాల రేంజ్ పరిధిలో పులి, చిరుత పులి, చుక్కల దుప్పి వంటి ముఖ్యమైన వన్యప్రాణులు కనిపిస్తాయని వెల్లడించారు. పులి అడవుల రాజుగా పిలవబడుతుందని, ఇది ఆహార శృంఖలలో అగ్రస్థానంలో ఉండి, ఇతర జంతువుల సంఖ్యను నియంత్రిస్తూ ప్రకృతి సమతుల్యతను కాపాడుతుం దన్నారు. చిరుత పులి చురుకైన మరియు తెలివైన జంతువని,ఇది అడవుల్లోని చిన్న, మధ్యస్థ జంతువులను వేటాడి జీవవ్యవస్థను సమతుల్యం చేస్తుందన్నారు. చుక్కల దుప్పి (స్పాటెడ్ డీర్) అడవుల్లో గడ్డి మరియు మొక్కలను తిని జీవిస్తుందని తెలిపారు. ఇది పులి, చిరుతల వంటి మాంసాహారి జంతువులకు ఆహారంగా ఉండి ఆహార శృంఖలలో ముఖ్య పాత్ర పోషిస్తుందన్నారు. వన్యప్రాణులను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని,అక్రమ వేటను నిరోధించడం, అడవులను సంరక్షించడం, ప్రకృతిని ప్రేమించడం ద్వారా మన భవిష్యత్ తరాలకు మంచి పర్యావరణాన్ని అందించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమం విజయవంతం కావడం స్ఫూర్తిదాయకమని అన్నారు. ఉపన్యాసం,చిత్రలేఖనం పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ (అప్పాయిపల్లి) నరేంద్ర కుమార్, ఎఫ్ఎస్ఓ( సాతాపూర్) వెంకటేష్, ఎస్బిఓలు ఎండి ఖాదర్ పాషా, శివాజీ, మురళీకృష్ణ, రవీందర్, పర్వీన్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా టెన్నికాయిట్ నూతన అధ్యక్షునిగా బాయికాటి బాల్ రెడ్డి



**మక్తల్ సూర్య న్యూస్** తెలంగాణ రాష్ట్ర టెన్నికాయిట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి.ఎన్. వెంకటేష్ ఆదేశాల మేరకు, నారాయణపేట జిల్లా టెన్నికాయిట్ అసోసియేషన్, నూతన అధ్యక్షునిగా పిఈటి బాయికాటి బాల్ రెడ్డిని నియమించినట్లు తెలంగాణ రాష్ట్ర టెన్నికైట్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు బి. గోపాలం ఈనెల 3న విలేకరుల సమావేశంలో తెలిపారు.నారాయణపేట జిల్లా టెన్నికాయిట్ అసోసియేషన్ నూతనంగా ఎంపికైన అధ్యక్షుడు పిఈటి బైయికాటి బాల్ రెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకంతో నన్ను నారాయణపేట జిల్లా టెన్నికాయిట్ నూతన అధ్యక్షుడిగా నియమించినందుకు రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.గోపాలంకు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పివిన్ వెంకటేష్ కి బాయికాటి బాల్‌రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. నేను నారాయణపేట జిల్లాలోని మారుమూల గ్రామీణ ప్రాంతానికి చెందిన క్రీడా ఆణిముత్యాలను వెలికి తీసి, వారికి క్రీడలలో మెరుగైన శిక్షణ ఇచ్చి రాష్ట్ర జాతీయస్థాయి టెన్నికాయిట్ క్రీడలకు పంపుతానని ఆయన తెలిపారు. నారాయణపేట జిల్లా టెన్ని కైట్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా ఎంపికైన బాల్ రెడ్డి ని రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.గోపాలం ,జిల్లా ప్రధాన కార్యదర్శి బి. దీప, కోశాధికారి డి .రాము అభినందించారు.

# ప్రకృతి వ్యవసాయం సాగు వలన రైతులకి, భూమికి, పర్యావరణానికి, ప్రధాన పంట వినియోగదారునికి కలిగే ప్రయోజనాలు

**- నానో యూరియా, సన్న రకం వరి,ప్రకృతి వ్యవసాయంతో రైతులకు ఎన్నో ప్రయోజనాలు మండల వ్యవసాయ అధికారి శ్రీలత**



**ధరూర్ సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని రైతు వేదిక నందు రైతులకు నానో యూరియా మరియు మేలైన సన్న రకం వరి పంటలను ప్రకృతి వ్యవసాయం గురించి రైతులకు ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీలత అన్నారు. మండల వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. యూరియా బస్తాలకు బదులుగా నానో యూరియాని వాడితే చాలా మంచి దాని వివరించారు. సాంప్రదాయ యూరియాకు బదులుగా నానో యూరియా వాడే అత్యాధునిక నత్రజని ఎరువు. 500 యం.ఎల్.సీసా 45 కేజీ యూరియా బస్తాకు సమానంగా పనిచేస్తూ, పంటలకు 80 శాతం పైగా పోషకాలను అందిస్తుంది. ఇది ఆకుల ద్వారా నేరుగా శోషించబడి, ఖర్చు తగ్గించి, దిగుబడిని పెంచుతూ, పర్యావరణ పరిరక్షణకు తోడ్పడుతుంది. ప్రకృతి వ్యవసాయం సాగు వలన రైతులకి, భూమికి, పర్యావరణానికి, ప్రధాన పంట వినియోగదారునికి కలిగే ప్రయోజనాలు వివరించారు. ఈ సందర్భంగా ఏవో శ్రీలత, మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ విధానంలో దేశీ పశువులు, ఆవుల ఆధారంగా జీవామృతం, బీజామృతం వంటి పద్ధతులతో రైతులు క్షేత్రస్థాయిలో పంటల సాగు చేయడం ద్వారా క్రిమి సంహారక మందులు, పురుగు మందుల వాడకం తగ్గుతుందని, రైతులు ప్రకృతి వ్యవసాయం చేయడం వలన మార్కెట్ లో అధిక ధరలు పలుకుతాయని కావున ప్రకృతి వ్యవసాయం చేయాలని తెలిపారు. వివిధ రకాల విత్తనాలను వేయడం ద్వారా ఎకరాకు వచ్చే పంట దిగుబడిపై రైతులకు అవగాహన కల్పించారు. రైతులందరూ కూడా సన్న రకం వరి విత్తనాలు వాడడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని అన్నారు. కార్యక్రమంలో ధరూర్ సర్పంచ్ డి ఆర్ విజయ్ కుమార్ హెచ్ ఓ రాజశేఖర్, ఆయిల్ ఫీల్డ్ అధికారి మేఘనాథ్,ప్రకృతి వ్యవసాయం చేసే రైతులు శేషగిరిరావు, చెన్నారెడ్డి,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన మాధవసేవే మాధవసేవ యూత్

**అడ్డాకుల, సూర్య న్యూస్:** అడ్డాకుల మండల కేంద్రానికి చెందిన మోటపోతుల బుచ్చన్న మంగళవారం మృతి చెందడంతో మాధవసేవే మాధవసేవ యూత్ సభ్యులు మృతదేహానికి నివాళి అర్పించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5000లు ఆర్థికసాయం అందజేశారు. పార్టీలకు, కులమతాలకు అతీతంగా బాధిత కుటుంబాలకు మానవత్వంతో ఆర్థిక సాయం అందిస్తున్న యువకులను గ్రామస్తులు అభినందించారు. ఆర్థిక సాయం అందించిన వారిలో మహేష్ యాదవ్, టి. శ్రీనివాసులు, బి.మహేందర్, ఈ. బాలరాజు, టి. వెంకటేష్ యాదవ్, వి. ఆంజనేయులు,టి. భాస్కర్ యాదవ్, ఎం.రాములు, ఎం. నరేష్ యాదవ్, ఎండి తహేర్ లు ఉన్నారు.

## అమ్రాబాద్‌లో ఘనంగా కాముని దహన కార్యక్రమం



**పదర. సూర్య న్యూస్.** అమ్రాబాద్ మండల కేంద్రంలో పరిధిలోని గ్రామాలలో సోమవారం రాత్రి కాముని దహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. చెడు పై మంచి విజయం సాధించడంపై ప్ర తి కగా నిర్వహించే ఈ కాముని దహన కార్యక్రమంలో అమ్రాబాద్ మండల కేంద్రంలో అమ్రాబాద్ గ్రామ సర్పంచ్ చిగుళ్ల కోటయ్య. ఉప సర్పంచ్ రాజారాం గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కాసోజు కృష్ణయ్య ఇంటి నుండి కాముని యొక్క ప్రతిమను ఊరేగింపుగా తీసుకువచ్చి కాముని దహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా హోలీ పండుగను ఈనెల నాలుగో తేదీన బుధవారం నాడు జరుపుకోవాలని నిర్ణయించారు. కార్యక్రమంలో అమరేశ్వర దేవాలయ కమిటీ చైర్మన్ తిప్పర్తి శ్రీనివాస్. శ్రీ కోదండ రామాలయం భూ పరిరక్షణ అధ్యక్షులు గోలి శ్రీకాంత్. డాక్టర్ నరసింహ. మాజీ ఉపసర్పంచ్ రఘు రామాచారి లక్ష్మణాచారి. మాజీ ఎంపిటిసి తిరుమలయ్య. కొండయ్య. యుగేందర్ గౌడ్. ఎలిజాల కృష్ణయ్య. ఎనుపోతుల నిరంజన్. బాల కిష్టయ్య, మల్లేష్. అర్చకులు శ్రీ కుమార్ శర్మ. చింతకుంట రాజు. మల్లేష్. ఇమ్మడి వెంకటేష్. ఎలిజాల సత్యనారాయణ. అరవింద్. రాజు. అమ్రాబాద్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు వచ్చే విధంగా కృషి చేస్తా : కౌన్సిలర్ షేక్ ఎజాస్



**కల్వకుర్తి సూర్యన్యూస్:** అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు వచ్చే విధంగా కృషి చేస్తానని కౌన్సిలర్ షేక్ ఎజాస్ తెలిపారు. కల్వకుర్తి మున్సిపాలిటీ లోని పదవ వార్డులో ఇందిరమ్మ ఇండ్లను వార్డు ఆఫీసర్ తస్లీమ్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి వస్తున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందే విధంగా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు, ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులు సకాలంలో పూర్తి చేసుకోవాలని సూచించారు, ఆయన వెంట కాలనీ ప్రజలు తదితరులు ఉన్నారు.

## కారు ఢీకొని వృద్ధుడు మృతి



**వంగూరు సూర్య న్యూస్.** మండలంలోని తిప్పారెడ్డిపల్లి గేట్ సమీపంలో రోడ్డు ప్రమాదంలో రాత్లావత్ రాములు అనే వృద్ధుడు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన మంగళవారం జరిగింది. వివరాల ప్రకారం మండలంలోని తిరుమలగిరి గ్రామపంచాయతీ పరిధిలోని సాయి గుట్ట తండాకు చెందిన రాత్లావత్ రాములు వయస్సు (91) తన ఇంటి నుండి పొలం వద్దకు నడుచుకుంటూ వెళ్తూ నేషనల్ హైవే 765 రహదారిని దాటుచుండగా హైదరాబాద్ నుండి శ్రీశైలం వెళ్తున్న టీఎస్ 09 ఎఫ్ పి 9994 నెంబర్ గల కారు డ్రైవర్ అతివేగంగా నిర్లక్ష్యంగా వాహనం నడపడం వలన వృద్ధుని ఢీకొట్టడం జరిగింది. ఈ ప్రమాదంలో రాములు రోడ్డుపై పడిపోయి తలకు కాళ్లకు చేతులకు తీవ్రమైన గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని కుమారుడు పర్వతాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్థానిక పోలీసులు కారు డ్రైవర్ పైకేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మహేష్ తెలిపారు.

# ఘనంగా రంగ్ - ఏ - అరణ్య కార్యక్రమం





అచ్చంపేట, సూర్య టౌన్, న్యూస్: అమ్రాబాద్ టైగర్ రిజర్వు ఆధ్వర్యంలో తెలంగాణ ఫారెస్ట్ ప్రభుత్వం మార్గదర్శకత్వంలో నాగర్‌కర్నూల్ డీఎఫ్‌వో, ఎఫ్‌డీఓల నాయకత్వంలో ప్రారంభించబడింది. "నిజమైన రంగులు అరణ్యంలోనే ఉన్నాయి" అనే సందేశాన్ని అందించేందుకు ఈ కార్యక్రమాన్ని ఆచంపేటలో, ఆచంపేట అటవీ విభాగం అవుట్‌రిచ్ కార్యక్రమాలలో భాగంగా మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ సొసైటీ సహకారంతో నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు అటవీ అధికారులు పర్యావరణ అవగాహన, సాంస్కృతిక ఉత్సాహంతో పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు వివిధ విద్యా సాంస్కృతిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు. ప్రకృతి, మనుషుల మధ్య సౌహార్దతను సూచిస్తూ ప్రత్యేక హోళీ వేడుకలను పర్యావరణ హితంగా నిర్వహించారు. ప్రకృతిలోనే నిజమైన అందం మరియు రంగులు ఉన్నాయని తెలియజేస్తూ ఐక్యత, ఆనందం పర్యావరణ బాధ్యత సందేశాన్ని వ్యాప్తి చేశారు.వన్యప్రాణి సంరక్షణ వాటిని రక్షించడంలో మన పాత్ర" అనే అంశంపై వ్యాసరచన పోటీ నిర్వహించబడింది. విద్యార్థులు అడవుల సంరక్షణ, అంతరించిపోతున్న జాతుల రక్షణ, పర్యావరణ సమతుల్యత పరిరక్షణ, కాలుష్య నివారణ వంటి అంశాలపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, నీటిని సంరక్షించడం, చెట్లు నాటడం, వన్యప్రాణి సంరక్షణపై అవగాహన పెంచడం వంటి చిన్నచిన్న చర్యల ద్వారా ప్రతి ఒక్కరూ సహకరించవచ్చని వారు ప్రాముఖ్యతనిచ్చారు.సాయంత్రం పాఠశాల ప్రాంగణంలో పరిశుభ్రత నిర్వహణ కార్యక్రమం చేపట్టి, కలుపు మొక్కలను తొలగించారు. ఈ కార్యక్రమం ప్రతికూల అంశాలను తొలగించడాన్ని ప్రతిబింబిస్తూ, పరిశుభ్రమైన పరిసరాల ప్రాముఖ్యతను తెలియజేసిందన్నారు. ఈ కార్యక్రమం పర్యావరణ విద్యను సాంస్కృతిక వేడుకలతో సమన్వయం చేస్తూ, విద్యార్థుల్లో వన్యప్రాణి సంరక్షణపై అవగాహనను బలపరిచింది. రంగ్-ఏ-అరణ్య ద్వారా అమ్రాబాద్ టైగర్ రిజర్వు మరియు తెలంగాణ అటవీ ప్రభుత్వం యువతలో బాధ్యతాయుత పౌరసత్వాన్ని ప్రకృతి, వన్యప్రాణుల సంరక్షణలో చురుకైన భాగస్వామ్యాన్ని ప్రేరేపిస్తున్నాయన్నారు. ప్రత్యేక ప్రోత్సాహకంగా, పోటీలో విజేతలైన విద్యార్థులను మన్ననూర్ జంగిల్ సఫారీకి తీసుకెళ్లనున్నారు. దీని ద్వారా వారు అటవీ పరిసర వ్యవస్థను ప్రత్యక్షంగా అనుభవించి, వన్యప్రాణులను వారి సహజ వాతావరణంలో చూడగలుగుతారనీ – నిజమైన శాశ్వతమైన రంగులు అరణ్యంలోనే ఉన్నాయని ప్రత్యక్షంగా తెలుసుకుంటారని పేర్కొన్నారు.

# కొనసాగుతున్న శ్రీ లక్ష్మీనరసింహ బ్రహ్మోత్సవాలు

**- మామిళ్ళపల్లిలో అట్టహాసంగా ఉమ్మడి జిల్లా కోలాటం పోటీలు**

**- నేడు రథోత్సవం**





**ఉప్పునుంతల, సూర్యన్యూస్:** ఉప్పునూతల మండలంలోని మామిళ్ళపల్లి గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాల సందర్భంగా సోమవారం రాత్రి ఉమ్మడి జిల్లా స్థాయి కోలాటం పోటీలు అట్టహాసంగా నిర్వహించబడ్డాయి. గ్రామం మొత్తం, పెద్దసంఖ్యలో భక్తులు, కళాభిమానులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ పోటీలలో మొత్తం 11 జట్లు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించాయి.మొదటి బహుమతి అంజి మాస్టర్ నంది వడ్డేమాన్ బృందానికి దక్కగా, మామిళ్ళపల్లి గ్రామానికి చెందిన కడారి రవీందర్ రూ.30,000 నగదు బహుమతిని ,రెండో బహుమతి వీరేష్ సదాగోడు (పెద్దాపూర్) బృందానికి లభించగా, కొత్త మధుసూదన్ రావు (కాంట్రాక్టర్) పెద్దాపూర్ రూ.20,000 బహుమతిని ,మూడో బహుమతి 15000 శివారెడ్డి అంబటిపల్లి బృందానికి మామిళ్ళపల్లి గ్రామానికి చెందిన చలమల పరమేష్ గౌడ్ ,నాలుగో బహుమతి యాపట్ల గ్రామానికి చెందిన శశి మాస్టర్ బృందానికి లభించగా, రూ.10,000 నగదు బహుమతిని మామిళ్ళపల్లి డిప్యూటీ సర్పంచ్ పానం సైదులు అందజేశారు. అలాగే పాల్గొన్న ప్రతి జట్టుకు ప్రోత్సాహకంగా కన్సోలేషన్ బహుమతిగా రూ.3,000 చొప్పున దేవస్థాన చైర్మన్ వేముల నరసింహారావు సర్పంచి ముకురాల మోహన్ గౌడ్ అందజేశారు.బ్రహ్మోత్సవాల వేడుకల్లో భాగంగా నిర్వహించిన ఈ కోలాటం పోటీలు గ్రామీణ కళలకు ప్రోత్సాహం కల్పించాయని, సంప్రదాయాలను పరిరక్షించడంలో ఇటువంటి కార్యక్రమాలు ముఖ్యపాత్ర పోషిస్తాయని గ్రామస్థులు, భక్తులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎస్సై వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ చైర్మన్ వేముల నరసింహారావు, మామిళ్ళపల్లి సర్పంచ్ ముకురాల మోహన్ గౌడ్, ఉప్పునుంతల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కట్టనంతరెడ్డి, గంగుల నరసింహారెడ్డి, గోవర్ధన్ రెడ్డి ,పాలక మండలి సభ్యులు చలమల గణేష్ గౌడ్, బుధగం శ్రీనివాస్ గౌడ్, ఎలుక స్వరూప సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో ఉపాధి కూలీలు అప్రమత్తంగా వ్యవహరించాలి

**- అప్పాయిపల్లి సర్పంచ్ విజయకృష్ణ**



**లింగాల, సూర్యన్యూస్:** వేసవిలో ఉపాధి కూలీలు అప్రమత్తంగా వ్యవహరించాలని అప్పాయి పల్లి సర్పంచ్ విజయకృష్ణ సూచించారు. మంగళవారం అప్పాయి పల్లి గ్రామ శివారులో జరుగుతున్న జాతీయ ఉపాధి హామీ పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు. కూలీల వద్ద తాగునీరు లేకపోవడాన్ని సర్పంచ్ గుర్తించారు. ఎండ తీవ్రంగా ఉందని పనులు చేసేటప్పుడు వడదెబ్బ తగిలితే ప్రమాదమని తాగునీరు వెంట తీసుకుని రావాలని సర్పంచ్ విజయకృష్ణ అన్నారు. వేసవి కాలంలో ఉదయమే వచ్చి తమ కేటాయించిన పనులను చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వ నిబంధనలను పాటిస్తూ రోడ్డుకి ఇరువైపులా మొక్కలు దూరం దూరంగా నాటాలని కూలీలకు మేటీలకు చెప్పారు.ఎండ తీవ్రత అధికంగా ఉందని, కూలీలకు ఆరోగ్య సమస్యలు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. పని ప్రదేశంలో మాస్టర్ తప్పకుండా ఉంచాలని రిజిస్టర్ రాయాలని గ్రామ కార్యదర్శికి సూచించారు. పనిజరిగే ప్రదేశంలో నీటి వసతి కల్పించాలన్నారు. ఉపాధి పనులు సక్రమంగా నిర్వహించాలని, జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి పనిదినాలు కల్పించాలన్నారు. 110 మంది కూలీలు హాజరవుతున్నారని మేటిలు వివరించారు.

# సింబయోసిస్‌లో ఘనంగా నెక్సాథాన్ 2026 కార్యక్రమం

★దేశవ్యాప్తంగా వివిధ విశ్వవిద్యాలయాలు, ఇంజనీరింగ్ కళాశాలలకు చెందిన 150 మంది విద్యార్థుల హాజరు



నందిగామ, మేజర్‌న్యూస్ (మార్చి 03): సాంకేతికత ఆధారంగా వాస్తవ సమస్యలకు పరిష్కారాన్ని చూపడమే నెక్సాథాన్, హ్యాకథాన్‌ల ప్రధాన లక్ష్యమని ఆల్గోభారత్ రీజినల్ అంబాసిడర్ ఆకాష్ మల్లారెడ్డి అన్నారు. ఆధునిక సాంకేతికతతో ముందుకు సాగుతున్న విద్యార్థులు భావి భారతంలో ఉన్నతస్థానాలకు చేరుకుంటారని ఆయన పేర్కొన్నారు. సింబయోసిస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లో ఈనెల 2నుండి రెండురోజుల పాటు కొనసాగిన నెక్సాథాన్ 2026 కార్యక్రమం మంగళవారం ముగిసింది. డైరెక్టర్ ప్రొఫెసర్ రాజనీకాంత్ ఆలువాలు ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమానికి దేశవ్యాప్తంగా ఉన్న వివిధ విశ్వవిద్యాలయాలు, ఇంజనీరింగ్ కళాశాలలకు చెందిన 150 మంది విద్యార్థినీ, విద్యార్థులు హాజరుకాగా ఆల్గోభారత్ రీజినల్ అంబాసిడర్ ఆకాష్ మల్లారెడ్డి, ఆల్గోభారత్ హైదరాబాద్ అంబాసిడర్ డానిష్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా బ్లాక్‌చైన్ సాంకేతికతలో ఉన్న విస్తృత అవకాశాలు, పరిశ్రమల్లో పెరుగుతున్న అవసరాలపై వారు విద్యార్థులకు వివరించారు. ఈ హ్యాకథాన్‌లో అనురాగ్ యూనివర్సిటీ, విద్యా జ్యోతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, బి.వి.రాజు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (బివిఆర్ఐటీ నర్సాపూర్ సహా), సింబయోసిస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (హైదరాబాద్), ఎస్‌వీకేఎమ్‌స్ ఎన్ఎమ్ఐఎమ్ఎస్ హైదరాబాద్, చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ, మెథడిస్ట్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ,చైతన్య భారతీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (సీబీఐటీ), విజ్ఞాన్ భారతీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, విజ్ఞాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, మహీంద్రా యూనివర్సిటీ, ఆదిత్య యూనివర్సిటీ, సిద్ధార్థ అకాడమీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్, మాతృశ్రీ ఇంజినీరింగ్ కాలేజ్, సిద్ధార్థ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ తదితర విద్యాసంస్థల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అల్గోరాండ్ బ్లాక్‌చైన్ ఫీచర్లను వినియోగించి ఫిన్‌టెక్, డిజిటల్ ఐడెంటిటీ, డేటా సెక్యూరిటీ తదితర రంగాల్లో వినూత్న పరిష్కారాల అభివృద్ధి తదితర అంశాలకు సంబంధించి రూపొందించిన ప్రాజెక్టుల పట్ల ముఖ్య అతిథులు విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆయా యూనివర్సిటిలు, కళాశాలల విద్యార్థులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌కు మాతృవియోగం

★మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, నాయకులు



కడ్తాల్, మేజర్‌న్యూస్ (మార్చి 03): కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్ తల్లి గుర్కా మంగమ్మ మంగళవారం ఉదయం తన స్వగ్రామమైన కడ్తాల్ మండలం చల్లంపల్లిలో మృతిచెందింది. ఈ మేరకు విషయం తెలుసుకున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నియోజకవర్గంలోని వివిధ మండలాల నాయకులు, పలువురు మాజీ ప్రజాప్రతినిధులతో కలిసి మంగమ్మ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌ను పరామర్శించి వివరాలు తెలుసుకున్నారు. మాజీ ఎమ్మెల్యే తల్లికి నివాళులర్పించినవారిలో టిపిసిసి అధికార ప్రతినిధి ఠాగూర్ బాలాజీసింగ్, కడ్తాల్ మాజీ సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి, కడ్తాల్ సర్పంచ్ రాయికంటి బిక్షపతి, ఏఎమ్‌సి వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్‌రెడ్డి, ఆమనగల్లు మాజీ జడ్‌పిటిసి శ్రీపాతి శ్రీనివాస్‌రెడ్డి, మైసిగండి మాజీ ఎంపిటిసి ఆయిల్ల శ్రీనివాస్‌గౌడ్, కడ్తాల్ మాజీ ఎంపిటిసి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, మక్తమాధారం మాజీ సర్పంచ్ యాట నర్సింహ్మ, సింగిల్‌విండో మాజీ డైరెక్టర్ చేగూరి వెంకటేష్, చందోజీ, నియోజకవర్గంలోని వివిధ మండలాల నాయకులు, పలువురు మాజీ ప్రజాప్రతినిధులు ఉన్నారు.

# అవురుపల్లి సమగ్రాభివృద్ధికొరకు ఎమ్మెల్యేకు వినతి

★గ్రామంలో నూతనంగా సిసి రోడ్లు, అండర్‌డ్రైనేజీ నిర్మాణాలకు నిధులు కేటాయించి గ్రామంలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యేను కోరిన నాయకులు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (మార్చి 03): మాడ్గుల మండలం అవురుపల్లి గ్రామ సమగ్రాభివృద్ధికి సహకారం అందించాలని కోరుతూ మంగళవారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి విన్నవించడం జరిగిందని అవురుపల్లి మాజీ సర్పంచ్ బాలమోని అలివేలుహరిమోహన్‌గౌడ్ తెలిపారు. ఈ మేరకు వార్డుసభ్యులు బాలమోని వెంకటయ్యగౌడ్, గౌని పార్వతమ్మ, నాయకులతో కలిసి హైద్రాబాద్‌లో ఎమ్మెల్యేను కలిసి గ్రామంలో నూతనంగా సిసి రోడ్లు, అండర్‌డ్రైనేజీ నిర్మాణాలకు నిధులు కేటాయించాలని, అదేవిధంగా గ్రామంలో ఎలాంటి విద్యుత్ సమస్యలు తలెత్తకుండ చర్యలు చేపట్టాలని విన్నవించినట్లు మాజీ సర్పంచ్ తెలిపారు. తమ వినతిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే అవురుపల్లి గ్రామాభివృద్ధి సంపూర్ణ సహకారం అందిస్తానని హామి ఇచ్చినట్లు బాలమోని అలివేలుహరిమోహన్‌గౌడ్ వివరించారు. ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేసినవారిలో వార్డుసభ్యులు బాలమోని వెంకటయ్యగౌడ్, గౌని పార్వతమ్మ, బిజెపి బూత్ కమిటి అధ్యక్షులు గౌని నర్సింహ్మగౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గౌని యాదయ్యగౌడ్, రఘుకిషోర్‌రెడ్డి, అలువాల వెంకటయ్యగౌడ్, నాగిల్ల శ్రీరాములు, ఇటికాల రాజేందర్‌రెడ్డి తదితరులు ఉన్నట్లు మాజీ సర్పంచ్ పేర్కొన్నారు.

# నారా భువనేశ్వరిని కలిసిన యాదిలాల్



ఆమనగల్లు మేజర్ న్యూస్ (మార్చ్ 03)ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి భువనేశ్వరినీ హైదరాబాద్ ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ లో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల అవార్డు అందుకున్న ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. కల్వకుర్తి నియోజకవర్గంలో టిడిపి పార్టీ పరంగా చేస్తున్న కార్యక్రమాలను భువనేశ్వరికి వివరించినట్లు యాదిలాల్ తెలిపారు. గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేసి పూర్వ వైభవం తీసుకురావాలని ఈ సందర్భంగా ఆమె సూచించినట్ల ఆయన పేర్కొన్నారు.

# 10 నెలలు గడుస్తున్నా ఇప్పటికీ సన్న వడ్ల బోనస్ ఎక్కడ?

**- 3 నెలలు కావస్తున్నా మొక్కజొన్నల డబ్బులేమయే....! - మాజీ సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడు మిది గడ్డ బాబు రావు**



జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( మార్చి:0 3): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతుల దగ్గర నుంచి గిట్టుబాటు ధర తో పాటు కింటా సన్న వడ్ల కు 500 రూపాయల చొప్పున నేరుగా రైతుల కాతా లో జమచేస్తమని ప్రభుత్వం మాటలు నమ్మి మోసపోయారు అని ఆయన అన్నారు. అలాగే మొక్కజొన్నలు అమ్మి మూడునెలలు కవాస్తున్న ఇప్పటికీ సన్న వడ్ల బోనస్ లేదు, మొక్కజొన్నల డబ్బులు లేవు అని ఆయన అవేదన వ్యక్తం చేశారు. స్వయానా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులు ధాన్యము కానీ, మరి ఏ ఇతర పంటలను కేవలం 48 గంటలలో రైతుల కు నేరుగా బ్యాంక్ అకౌంట్ ల లో జమచెస్తమని తెలిపారని ఆయన గుర్తు చేశారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని, మొక్కజొన్నల ను పండించి మీకు అమ్మినామని, డబ్బులు మాకు యసంగి వరి సాగు కు పెట్టుబడి వస్తుందని ఎంతో ఆశగా ఎదురు చూశామని ఆయన అవేదన వ్యక్తం చేశారు. మేము వరి సాగు కు పెట్టుబడి అందాకా ప్రయివేట్ వ్యాపారుల వద్ద అప్పుచేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి సన్న వడ్ల బోనస్ ను, మొక్కజొన్నల డబ్బులు నేరుగా రైతుల కాతాలలో జమచేయాలని మిదిగడ్డ బాబు రావు కోరారు.

# తుంపల్లిలో ఎల్కా గూడెం, గ్రామాలలో ఐ మాక్స్ లైట్లకు శంకుస్థాపన



జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( మార్చి:3): మండల పరిధిలోని తుం పల్లి లో, ఎలుక గూడెం గ్రామాలలో మంగళ వారం నాడు ఐ మాక్స్ లైట్ల అమరిక కోసం శంకుస్థాపనలు చేశారు. మొదటగా తుం పల్లి లో సర్పంచ్ బోయ రామచంద్రయ్య ఐ మాక్స్ లైట్ల కొరకు భూమి పూజా చేశారు. అలాగే ఎలుక గూడెం లో సర్పంచ్ చాకలి బంద్యయ బుమి పూజా చేశారు. ఈ కార్యక్ర మనికి ముఖ్య అతిథిగా హాజరైన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజు, చంద్రబాబు గౌడ్, ఇరాని జంగయ్య, మార్కెట్ డైరెక్టర్ వెంకట నర్సిహ్మారెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్ లు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యువకుడు అదృశ్యం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మార్చ్ 03): యువకుడు అదృశ్యమైన సంఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఇన్స్పెక్టర్ బి లక్ష్మీనారాయణ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం. మహేశ్వరం మండలం తుక్కుగూడకు చెందిన ముదావత్ విజయ్ తన సోదరుడు ముదావత్ భాస్కర్ (35), తుక్కుగూడ అయ్యప్ప స్వామి ఆలయం ఎదురుగా ఫుడ్ ట్రక్ లో టిఫిన్ సెంటర్ ను నిర్వహిస్తున్నారు. ఈనెల 2న రాత్రి 8 గంటలకు విజయ్ టిఫిన్ సెంటర్ లో ఉన్నప్పుడు, అతని సోదరుడు భాస్కర్ ఇంటి నుండి బయటికి వెళ్లి తిరిగి రాలేదు. అతని ఫోన్ కూడా స్విచ్ ఆఫ్ అని ఉంది. దీంతో విజయ్ తన సోదరుడు గురించి చుట్టుపక్కల ప్రాంతాలలో, బంధువుల వద్ద వెతికిన ఆచూకీ లభ్యం కాకపోవడంతో పహాడీ షరీఫ్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు. అతని ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# నిజమైన అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు చేపట్టాలి





**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 03):** నిజమైన అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ల సమావేశంలో వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ...నిజమైన అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు చేపట్టాలి అని తెలిపారు.గ్రామ సభల్లో సంక్షేమ పథకాల వారీగా ప్రభుత్వం చేకూరుస్తున్న లబ్ధిని ప్రజలకు వివరించాలని అన్నారు.ప్రజా ప్రభుత్వంలో అందిస్తున్న రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ లబ్ధి దారుల అభిప్రాయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి అని పేర్కొన్నారు.విద్యా వ్యవస్థలో ప్రజా ప్రభుత్వం తీసుకువస్తున్న మార్పులపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.ప్రభుత్వ ఆసుపత్రులను పటిష్ఠం చేసేందుకు సమీపంలోని మెడికల్ కాలేజీలకు అనుసంధానం చేయాలి అని తెలిపారు.తద్వారా ప్రజలకు మెరుగైన వైద్యం అందిచేలా చర్యలు తీసుకోవాలన్నారు. మధ్యాహ్న భోజనం ఏజెన్సీలకు ప్రతి నెలా బిల్లుల చెల్లింపులు కచ్చితంగా అందేలా చర్యలు చేపట్టాలని అన్నారు.99 డేస్ ప్రోగ్రాం లో గ్రామ స్థాయి నుంచి జిల్లా వరకు ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం ఉండాలన్నారు.

## ఒక ఇంజెక్షన్ కోసం 1.5 కోట్లు

- ప్రాణాల కోసం పోరాడుతున్న చిన్నారి ఆర్యన్స్‌కు అండగా నిలుద్దాం
- బీజేపీ రాష్ట్ర నాయకులు ఏనుగు సుదర్శన్ రెడ్డి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 03):** మేడ్చల్ జిల్లాలోని ఘట్కేసర్ ప్రాంతంలో నివాసం ఉంటున్న, యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లి మండలం జూలూరు గ్రామానికి చెందిన 22 నెలల చిన్నారి ఆర్యన్స్ అరుదైన ప్రాణాంతక వ్యాధి అయిన స్పైనల్ మస్క్యులర్ అట్రోఫీ (ఎస్ఎంఎ) టైప్ 2తో ప్రాణాల కోసం పోరాడుతున్నాడు. ఈ వ్యాధి కారణంగా శరీర కండరాలు రోజురోజుకు బలహీనపడుతూ, చిన్నారి నడవలేని పరిస్థితికి చేరుకున్నాడు. చిన్న వయస్సులోనే తీవ్ర ఆరోగ్య సమస్యను ఎదుర్కొంటుండటంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వైద్యుల సూచన మేరకు చిన్నారి పూర్తిగా కోలుకోవాలంటే ఒకే ఒక్క ప్రత్యేక ఇంజెక్షన్ అవసరమని, దాని ఖర్చు సుమారు రూ.1 కోటి 50 లక్షలు అవుతుందని తెలిపారు. పేద కుటుంబానికి చెందిన తల్లిదండ్రులు నవీన్, కిరణ్ అంత భారీ మొత్తాన్ని సమకూర్చలేని పరిస్థితిలో ఉండటంతో దాతలను సహాయం చేయాలని వేడుకుంటున్నారు. ఈ నేపథ్యంలో కుటుంబ సభ్యులు బీజేపీ రాష్ట్ర నాయకులు ఏనుగు సుదర్శన్ రెడ్డి నివాసంలో కలిసి తమ బిడ్డ పరిస్థితిని వివరించారు. చిన్నారి స్థితి విన్న ఆయన తీవ్రంగా మనసు కృంగిపోయి, తన వంతు ఆర్థిక సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు. అలాగే దాతలు, సేవా సంస్థలు, రాజకీయ నాయకులు, సామాజిక కార్యకర్తలు ముందుకు వచ్చి చిన్నారి ప్రాణాలను కాపాడాలని పిలుపునిచ్చారు. సమాజం మొత్తం సహకారం అందిస్తే చిన్నారి ఆర్యన్స్ సాధారణ పిల్లల్లా ఆరోగ్యంగా జీవించే అవకాశం ఉందని కుటుంబ సభ్యులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



-సహాయం కోసం వివరాలు:

పేరు: ఆర్యన్స్ (22 నెలలు)

తల్లిదండ్రులు: నవీన్ – కిరణ్

ఫోన్ / ఫోన్‌పే / గూగుల్ పే: 9963292482 (ఎ. నవీన)

ఇన్‌స్టాగ్రామ్: @aryansh_fights_sma_type2

మన చిన్న సహాయం ఒక చిన్నారి జీవితాన్ని కాపాడగలదు.

# వన్య ప్రాణులను కాపాడుకోవడం మన బాధ్యత..

- ఉప్పల్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శరత్ చంద్ర రెడ్డి..
- శాంతివనం పార్కులో ఘనంగా ప్రపంచ వన్యప్రాణాల దినోత్సవం..
- వేసవిలో అడవుల్లో అగ్నిప్రమాదాలపై అవగాహన..
- ముఖ్య అతిధులుగా ఉప్పల్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీస్ శరత్ చంద్ర రెడ్డి
- యానిమల్ వారియర్ కన్జర్వేషన్ సొసైటీ సభ్యులు సాయి దత్త, మధు..

**మేడిపల్లి మేజర్ న్యూస్ మార్చ్ 03 :** వన్య ప్రాణులను కాపాడుకోవడం మన బాధ్యత అని ప్రతీ ఒక్కరు సహకరించాలని ఉప్పల్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శరత్ చంద్ర రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా మల్కాజ్ గిరి మున్సిపల్ కార్పొరేషన్, బోడుప్పల్ సర్కిల్ పరిధి శాంతివనం పార్కులో ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా వేసవిలో అడవుల్లో అగ్ని ప్రమాదాలపై పలువురికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శరత్ చంద్రారెడ్డి,యానిమల్ వారియర్ కన్జర్వేషన్ సొసైటీ సభ్యులుసాయి దత్త, మధు లు పాల్గొని వన్యప్రాణుల ప్రాముఖ్యత మరియు పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించారు. వన్యప్రాణుల కొరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేశారు. అదే విధంగా వేసవి కాలం రానన్నడంతో అడవుల్లో పార్కుల్లో అగ్ని ప్రమాదాలు సంభవిస్తుంటాయి. దీనిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో యానిమల్ వారియర్ కన్జర్వేషన్ సొసైటీ ఎన్జీఓ సభ్యులు సాయి దత్త,ఎన్ మధులు పాల్గొని యానిమల్స్ మానవులకు మధ్య సత్సంబంధాన్ని తెలియజేశారు. మూగజీవులకు ప్రతి ఒక్కరు అండగా ఉండాలని వాటికి కావాల్సిన సదుపాయాలు కల్పించాలని కోరారు.వేసవిలో మనవంతు సాయంగా పక్షులకు మిద్దెపైన నీటి తొట్టెలు,ఆహారం అందించాలని, అలానే కాలనీలలో పశువులకు, ఇతరాత్ర జీవులక నీటి తొట్టెలు ఏర్పాటు చేస్తే నీటి దాహర్తిని తీర్చవచ్చని వన్యప్రాణులను కాపాడుకోవడం మన అందరి బాధ్యత అని వారు అన్నారు.ఈ కార్యక్రమం లో ఫారెస్ట్ సిబ్బంది, ఎన్జీవోస్, శాంతి వనం పార్క్ వాకర్స్ తదితరులు పాల్గొన్నారు.





## సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్



సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ నందారం ప్రశాంత్

**కొడంగల్, మేజర్ న్యూస్ (మార్చి 3 ):** కొడంగల్ మండలంలోని నాగారం గ్రామంలో నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులను కొడంగల్ మున్సిపల్ చైర్మన్ నందారం ప్రశాంత్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలు, తండాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం నిధులు మంజూర్ చేస్తుందన్నారు. ప్రజల సంక్షేమం, అభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పట్లోళ్ల ప్రశాంతకుమారి మదనసింహారెడ్డి, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘట్‌కేసర్‌లో ఘనంగా హోలీ వేడుకలు





**ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(మార్చి, 03):**ఘట్‌కేసర్‌లో మంగళవారం హోలీ సంబరాలు అంబరాన్నంటాయి. యువకులు, మహిళలు, చిన్నారులు, పెద్దలు కేరింతలు కొడుతూ రంగులు చల్లుకున్నారు. వాడవాడలా హోలీ సంబరాలు ఘనంగా జరిగాయి. కాలనీల్లోని ప్రధాన కూడళ్ల వద్దకు కాలనీవాసులు చేరుకుని రంగులు చల్లుకున్నారు. చిన్నారులు, యువత, పెద్దలు స్నేహితుల వద్దకు వెళ్లి రంగులు చల్లారు.ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. యువకులు ప్రధాన కూడళ్ల వద్దకు చేరుకుని రంగులు చల్లుకుంటూ నృత్యాలు చేశారు.

## పరిగిలో ఘనంగా హోలీ వేడుకలు...





**పరిగి.మేజర్ న్యూస్ (మార్చి 03)**పరిగిలో హోలీ వేడుకలు ఘనంగా జరిగాయి. సోమవారం రాత్రి పట్టణంలో పలు కాలనీలలో కామ దహన కార్యక్రమం నిర్వహించారు. మంగళ వారం ఉదయం హోలీ వేడుకలు జరుపుకున్నారు. పట్టణం తో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాలలో హోలీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. చిన్నారులు, పెద్దలు, మహిళలు అందరూ కలిసి ఆటపాటలతో సంతోషంగా హోలీ పండుగ ను జరుపుకున్నారు.



## జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ

### - టూరిజం శాఖ డైరీ, క్యాలెండరు కలెక్టర్‌కి అందజేత
### - సోమశిల - అలంపూర్ టూరిజం సర్క్యూట్ డెవలప్ మెంట్ పై చర్చ



**వీపనగండ్ల సూర్య న్యూస్:** నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ నాయక్‌ని జిల్లా పర్యాటకశాఖ అధికారి కల్వరాల నరసింహ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా టూరిజం శాఖ డైరీ, క్యాలెండరు ను జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ కలెక్టర్‌కు అందించడం జరిగింది. అదే విధంగా సోమశిల అలంపూర్ టూరిజం సర్క్యూట్ లో భాగంగా సోమశిల, సింగోటం, జట్ పోల్, కొల్లాపూర్ కోట తదితర ప్రాంతాలను టూరిజం పరంగా అభివృద్ధి చేసే ప్రణాళిక పైకలెక్టర్‌తో చర్చించడం జరిగింది.త్వరలోనే టూరిజం శాఖ తరపున జిల్లా ఫారెస్ట్, రెవిన్యూ, దేవాదాయ శాఖ, ఇరిగేషన్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి సోమశిల,అలంపూర్ టూరిజం సర్క్యూట్ పై సమీక్ష సమావేశం నిర్వహిద్దామని కలెక్టర్ తెలియజేసారు.

## అంగన్వాడి కేంద్రంలో విద్యార్థులకు ప్రతినెల చికెన్ భోజనం



**అచ్చంపేట సూర్యన్యూస్:** అచ్చంపేట నియోజకవర్గం బలమూరు మండలం గట్టు తుమ్మెన్ గ్రామ అభివృద్ధి కోసం పాఠశాల, అంగన్వాడిలో ప్రతి నెలలో ఒక్కసారి ఓబిసి చైర్మన్ వంగ గిరి పెడుతాన్ గౌడ్ తన సొంత ఖర్చులతో పిల్లలకు భోజనం చికెన్‌తో విద్యార్థులకు అందిస్తున్నారు ఊర్లో ఏ సమస్యలున్నా ముందుకెళ్లి సమస్యలను పరిష్కరిస్తున్నారు. గ్రామస్తులు గిరి వర్ధన్ గౌడ్ సేవలను ప్రశంసిస్తున్నారు.

## నాగర్‌కర్నూల్ జిల్లాకు 1772 హెచ్‌పీవీ టీకాలు కేటాయింపు

### - త్వరలో టీకా కార్యక్రమం ప్రారంభం
### - డీఎంహెచ్‌వో డా. రవి కుమార్ నాయక్



**నాగర్‌కర్నూల్, ఎడ్యుకేషన్, సూర్యన్యూస్:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని జిల్లా వ్యాక్సిన్ స్టోర్‌కు హెచ్‌పీవీ (హ్యూమన్ పాపిలోమా వైరస్) టీకాలు చేరాయి. మొదటి విడతగా జిల్లాకు మొత్తం 1772 డోసుల హెచ్‌పీవీ టీకాలు కేటాయించబడినట్లు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా. రవి కుమార్ నాయక్ తెలిపారు. జిల్లా వ్యాక్సిన్ స్టోర్‌లో టీకాలను స్వీకరించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో హెచ్‌పీవీ టీకా కార్యక్రమాన్ని త్వరలో ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. టీకా నిర్వహణకు సంబంధించి వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బందికి అవసరమైన శిక్షణ పూర్తి చేసినట్లు వెల్లడించారు. మొదటి విడతలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి మరియు సివిల్ ఆసుపత్రుల్లో టీకా కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. మహిళలు మరియు బాలికల ఆరోగ్య రక్షణలో భాగంగా ఈ టీకా కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాక్సిన్ స్టోర్ మేనేజర్ దామగట్ల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యా కమిషన్ అసంబద్ధ సిఫారసులను వెంటనే తొలగించాలి

### - నాగర్‌కర్నూల్ జిల్లా టీచర్స్ జేఏసీ డిమాండ్



**నాగర్‌కర్నూల్, ఎడ్యుకేషన్, సూర్యన్యూస్:** నాగర్‌కర్నూల్ జిల్లాలోని టీచర్స్ జేఏసీ, తెలంగాణ విద్యా కమిషన్ సమర్పించిన విధాన పత్రంలో ఉన్న అసంబద్ధ సిఫారసులను తక్షణమే తొలగించాలని డిమాండ్ చేసింది. కమిషన్‌కు చైర్మన్‌గా వ్యవహరించిన ఆకునూరి మురళి ఆధ్వర్యంలో రూపొందించిన ప్రతిపాదనల్లో కొన్ని అంశాలు ప్రభుత్వ విధానానికి ఉపయోగకరంగా ఉన్నప్పటికీ, అనేక సూచనలు ఆచరణ సాధ్యం కానివిగా ఉన్నాయని తీవ్రంగా ఆక్షేపించారు. మంగళవారం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో జేఏసీ చైర్మన్ డి. సత్యనారాయణ రెడ్డి అధ్యక్షతన జిల్లాలోని వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు. కమిషన్ ప్రతిపాదించిన విధానాలపై విస్తృతంగా చర్చించారు. ప్రధాన అభ్యంతరాలు: మండలాన్ని యూనిట్‌గా తీసుకుని ఒక్క మండలంలో 3 లేదా 4 పాఠశాలలే ఉండాలనే ప్రతిపాదన గ్రామీణ విద్యార్థులకు విద్యను దూరం చేసే చర్యగా అభిప్రాయపడ్డారు. విద్యార్థుల ఉత్తీర్ణత శాతాన్ని 45% నుంచి 75%కు పెంచే ప్రతిపాదన విద్యార్థులపై మానసిక ఒత్తిడిని పెంచి, డ్రాప్‌అవుట్‌లు పెరిగే ప్రమాదం ఉందన్నారు. ఉపాధ్యాయ శిక్షణకు సంబంధించిన కొన్ని సూచనలు చీఫ్‌ఆశీఉఘ్రీ జశీబఅఎఱశ్రీ టశీతీ ుముఎష్ట్రవతీ జుఎబఎఫ్‌అశీఅ (ఎన్‌సిటిఈ) నిబంధనలకు విరుద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు. వివిధ ప్రవేశ పరీక్షలను రద్దు చేయడం కార్పొరేట్ విద్యా వ్యవస్థలకు ఊతమిచ్చే చర్యగా అభివర్ణించారు. ఒకే క్యాంపస్‌లో 1500 మందికి పైగా విద్యార్థులతో పాఠశాలలు నిర్వహించడం ఆచరణ సాధ్యం కాదన్నారు. ఉపాధ్యాయులను ఐదు సంవత్సరాల కాంట్రాక్ట్ పద్ధతిలో నియమించి, ఆ తర్వాత పనితీరు ఆధారంగా కొనసాగింపు ఇవ్వాలనే ప్రతిపాదన అన్యాయమని విమర్శించారు. ఉపాధ్యాయుల వేతనాలు అధికమని తగ్గించాలని సూచించడం అసహేతుకమని పేర్కొన్నారు. పేద విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఫీజు రీయింబర్స్‌మెంట్ రద్దు చేయాలనే ప్రతిపాదన తీవ్ర అన్యాయం అవుతుందని ముక్తకంఠంతో వ్యతిరేకించారు. విద్యా కమిషన్‌లోని పలు సిఫారసులు విద్యారంగాన్ని ప్రైవేట్ కార్పొరేట్ శక్తులకు అప్పగించే విధంగా ఉన్నాయని ఆరోపిస్తూ, అసంబద్ధ సిఫారసులను తొలగించి తెలంగాణ ప్రజల, విద్యార్థుల ఆకాంక్షలకు అనుగుణంగా విధానాలను పునర్వ్యమర్శించాలని జేఏసీ డిమాండ్ చేసింది. ఈ సమావేశంలో జేఏసీ నాయకులు డాక్టర్ శ్రీధర్ శర్మ, బి.ఇ. విజయ్ కుమార్, బి. రాజారెడ్డి, గుడిపల్లి నిరంజన్, లక్ష్మణ్ నాయక్, సిహెచ్ వెంకట్, పచ్చిపాల సుబ్బయ్య, కూరాకుల ఆంజనేయులు, టి. రమేష్, కొంగరి జానయ్య తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహల రహిత గ్రామంగా చేయడమే నా ప్రధాన లక్ష్యం

### - ఇప్పలపల్లి గ్రామ సర్పంచ్ రాత్లావత్‌గేమానాయక్




**పదర. సూర్య న్యూస్.** పదర మండల పరిధిలోని ఇప్పలపల్లి గ్రామంలో మంగళవారం నాడు కోనేరు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బాల్య వివాహాలు లేని భారత దేశమే లక్ష్యంగా సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా ఇప్పలపల్లి గ్రామంలో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ రాత్లావత్ గే మా నాయక్ ముఖ్యఅతిథిగా హాజరైన. ఈ సందర్భంగా గ్రామపంచాయతీలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పలపల్లి గ్రామాన్ని బాల్య వివాహాల రై హి త గ్రామంగా తీర్చిదిద్దడ మే నా ప్రధాన లక్ష్యం అని బాలల హక్కులను హక్కులను హరించే అధికారం ఎవ్వరికి లేదని అమ్మాయిలకు 18 సంవత్సరాలు అబ్బాయిలకు 21 సంవత్సరాలు నిండిన తర్వాతనే గ్రామపంచాయతీలో నమోదు చేసుకొని ప్రభుత్వం అందిస్తున్న కళ్యాణ లక్ష్మి. షాది ముబారక్ పథకాలను ఉపయోగించుకోవాలని ఆయన ప్రజలకు సూచించారు. దీంతోపాటు బాల్య వివాహ నిరోధక చట్టం 2026 తూచా తప్పకుండా పాటించాలని ఆయన అన్నారు. బాల్య వివాలకు సంబంధించి అత్యవసర సమయంలో 1098 నెంబర్ను సంప్రదించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎం వి ఎఫ్ ప్రతినిధి బి వెంకటేష్. జాకీర్. సామాజిక కార్యకర్త రామావత్ సేవ. గ్రామ పెద్దలు రామకృష్ణారెడ్డి. సైదా రెడ్డి. పూల్ సింగ్. హనుమ. రామకృష్ణారెడ్డి. కోనేరు సంస్థ సిబ్బంది. గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సామాన్య వ్యాపారస్తులకే నోటీసులా!

**వీపనగండ్ల సూర్యన్యూస్:** వీపనగండ్ల మండల కేంద్రంలోని సర్వే నంబర్ 721 ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాల వ్యవహారం మరోసారి చర్చనీయాంశమైంది. శాశ్వతంగా నిర్మించుకున్న కొందరు ప్రభావశీలుల నివాసాలపై చర్యలు కనిపించకపోతే, బతుకుదెరువు కోసం తాత్కాలికంగా డబ్బాలు ఏర్పాటు చేసుకున్న సామాన్య వ్యాపారస్తులకు మాత్రమే నోటీసులు ఇచ్చి ఫోటోలు తీయటం తాసిల్దార్ అధికారులకు ఎంతవరకు సమంజసం అని చిరు వ్యాపారస్తులు ప్రశ్నిస్తున్నారు. తమ జీవనోపాధి కోసం తాత్కాలికంగా వేసుకున్న డబ్బాలను ఎప్పుడైనా తొలగించవచ్చని, అయితే ప్రభుత్వ భూమిలో శాశ్వత నిర్మాణాలు చేపట్టిన వారిపై ముందుగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.శాశ్వత నిర్మాణాలు ప్రభుత్వ భూమి పరిరక్షణకు పెద్దసవాలుగా మారుతున్నాయని వారు అభిప్రాయపడ్డారు. ఇంకా, తాము ఆక్రమణదారులుగా వ్యవహరించలేదని, 2016 సంవత్సరంలో అప్పటి తహసీల్దార్ ప్రభాకర్ రావు అనుమతితోనే జీవనోపాధి కోసం తాత్కాలిక డబ్బాలు ఏర్పాటు చేసుకున్నామని పేర్కొన్నారు. ఈ విషయాన్ని స్థానికులు కూడా బాగా తెలుసునని వారు తెలిపారు. అలాంటప్పుడు చిన్న వ్యాపారస్తులను మాత్రమే లక్ష్యంగా చేసుకుని నోటీసులు జారీ చేయడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూమిని పరిరక్షించడం అధికారుల బాధ్యతేనని, అయితే చర్యలు తీసుకోవడంలో సమానత్వం పాటించాలని, శాశ్వత అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారిపై ముందుగా కఠిన చర్యలు తీసుకోవాలని చిరు వ్యాపారస్తులు డిమాండ్ చేస్తున్నారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, రాజాపూర్, మూసాపేట, దేవరకద్ర రూరల్
వనపర్తి జిల్లా : వనపర్తి ప్రతినిధి, వనపర్తి, వనపర్తి టౌన్, వనపర్తి రూరల్, పాన్‌గల్
నాగర్‌కర్నూల్ జిల్లా : అచ్చంపేట రూరల్, బల్మూర్, మన్ననూర్, అమ్రాబాద్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట,
జోగులాంబగద్వాల జిల్లా : గద్వాల ప్రతినిధి, గద్వాల టౌన్, ఎర్రవల్లి చౌరస్తా, వడ్డేపల్లి, మానోపాడు, గట్టు
నారాయణపేట జిల్లా : నారాయణపేట రూరల్, కొత్తపల్లి, ఊట్కూర్

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757